BHARATH SAMACHAR DIGITAL

5, మే 2026, మంగళవారం | భారత్ సమాచార్

# నర్సాపూర్ రైతు వేదికలో ఘనంగా రైతు వారోత్సవాలు



**భారత్ సమాచార్.నెట్, మెదక్ జిల్లా:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక'లో భాగంగా నర్సాపూర్ రైతు వేదికలో సోమవారం "రైతు వారోత్సవాల"ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శాస్త్రీయ పద్ధతుల్లో వ్యవసాయం చేయడంపై రైతులకు సమగ్ర అవగాహన కల్పించారు. నేల ఆరోగ్య సంరక్షణపై రైతులందరితో ప్రతిజ్ఞ చేయించిన అధికారులు, మట్టి నమూనాల సేకరణ, మట్టి పరీక్షల ద్వారా కలిగే ప్రయోజనాలను వివరించారు. అనంతరం రైతులకు మట్టి ఆరోగ్య కార్డులను పంపిణీ చేసి, భూసారాన్ని బట్టి ఎరువులను ఎలా వాడాలో అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో భాగంగా సేంద్రియ, ప్రకృతి వ్యవసాయం ప్రాధాన్యతను, సమతుల ఎరువుల యాజమాన్యం గురించి రైతులకు వివరించారు. ముఖ్యంగా వరికి బదులుగా కుసుమలు, ఆయిల్ పామ్ వంటి ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు రైతులు మొగ్గు చూపాలని అధికారులు సూచించారు. కార్యక్రమంలో RDO రామకృష్ణ రావు, వ్యవసాయ అధికారిణి దీపిక, మున్సిపల్ చైర్ పర్సన్ లక్ష్మి, హార్టికల్చర్ ఆఫీసర్ రచన, వ్యవసాయ విస్తరణ అధికారి మోహన్, రైతులు పాల్గొన్నారు.

© 2026 Bharath Samachar